అదొక పెద్ద స్టూడియో. వింత వింత ఫేషన్లతో ముస్తాబయిన యువతీ యువకులు కోలాహలంగా సంచరిస్తున్నారు. అక్కడో నలుగురు, ఇక్కడో నలుగురు, మరోచోట ఇంకో నలుగురు యీవిధంగా సమావేశమై ముచ్చటగా కబుర్లు చెప్పుకుంటున్నారు.

ఆ ప్రదేశమంతా రమ్యంగావుంది. టెక్నీషియన్లు చాల చురుకుగా వున్నారు. ఏదో షూటింగు చెయ్యడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. బొమ్మలు, వాహనాలు, సీనరీలు, ఫ్లడ్‌లయిట్లు, ఒకటేమిటి, చాలా హడావిడిగావుంది.

సర్వంటుకుర్రాడు గ్లాసులతో 'టీ' పట్టుకొనివచ్చి ఒక్కొక్కరికే అందిస్తున్నాడు. పనిచేత అలసట చెందినవాళ్లూ, ఊరికే సాగా యిష్టాగోష్టిలో వున్నవాళ్ళూ 'టీ' తీసుకుని, త్రాగుతున్నారు. సిగరెట్టులేని పురుషుడు అక్కడ లేనే లేడని చెప్పాలి.

◆ ◆ ◆

స్టూడియో చూపించడానికి సుందరాన్ని తీసుకు వెళ్లాను. ఇక్కడ జరిగే కోలాహలమంతా చూచేసరికి అతనికి మతిపోయినట్టయింది. స్టూడియోలలో పనిచేసేవారంతా ఎంత వుత్సాహంగా వుంటారో అని ఆశ్చర్యపోయాడు. అతని స్వగ్రామంలో కాదుగదా, చుట్టుప్రక్కల వందమైళ్ళలో చూద్దామన్నా ఇంత రమ్యంగావున్న దృశ్యం అతనికి ఎన్నడూ కనిపించ లేదన్నాడు.

◆ ◆ ◆

ఆస్టూడియోలో నాస్నేహితుడు రామం పనిచేస్తున్నాడు. నేనూ సుందరం కలిసి తిన్నగా అతని దగ్గరకు వెళ్ళాం. ఇంకో ముగ్గురు స్నేహితులతో కలసి రామం వోచెట్టు నీడక్రింద లోకాభి రామాయణంలో మునిగివున్నాడు.

నేను రామాన్ని చూసిందే—

'హల్లో గుడ్ ఈవినింగ్ మిష్టర్ రామ్' అన్నాను.

'హల్లో వెల్‌కం' అన్నాడు రామం.

అక్కడవున్న స్నేహితుల్లో ఒకళ్లిద్దర్ని నేనుకూడా ఎరుగుదును—తరుచూ స్టూడియోకి వెళుతుంటా గనుక. ఓహో అంటే ఓహో అనుకున్నాం.

తక్కిన వాళ్లకు నన్ను ఎరుక పరచాడు రామం. సుందరం అభిలాషను వాళ్లకు తెలియ చెయ్యకుండా, అతడు నా స్నేహితుడనీ, చాలా చదువున్న వాడనీ చెప్పాను.

మాటల సందర్భంలో అక్కడి వాళ్లు నటకులనీ, ఒక్కొక్కళ్లకు నెలకు వంద రూపాయలకు తక్కువ లేదనీ. తెలిసింది.

"రామం" నిన్నరాత్రి నేనూ డైరెక్టరూ కలిసి సినీమాకు వెళ్లినప్పుడు ఏమన్నా డనుకున్నావ్. దర్బార్ కోర్టు సీనులో నేను అందరి కంటె ఫస్టుగా యాక్టు చేశానన్నాడు. మళ్లీ ఫిలింలో హీరోగా వేయిస్తాట్ట నన్ను అన్నాడు అందులో ఒకాయన.

"దానికేంగాని, ఈవిషయం చెప్పండిరా. హీరోయిన్ నన్ను పట్టుకుని చంపుతోం దేమిటి? ఎల్లా చచ్చేదిరా దాంతోటి. అస్తమానం సినీమాలనీ, షికార్లనీ వేపుకు తింట్రోంది? అన్నాడు ఇంకో కాయన.

"అందుకేరా, నేను దాని మొహం చూడకుండా వున్నది! మొన్న ఒకవుత్తరం పంపించి, నేను రాకపోతేతానే బయలుదేరి వస్తానంది. సరిగ్గా ఆసమయానికి ఇంటిలోంచి వెళ్లిపోయి, డైరెక్టరుకు ఆ వేళ షూటింగు గురించి కొన్ని సలహాలు ఇవ్వడానికి వెళ్ళాను." అని చెప్పాడు మూడో ఆయన.

వీళ్లు చెప్పేవాటన్నింటికీ "ఊఁ" అంటూ తాళం వేస్తున్నాడు రామం.

"దూర

ఫిలింలో నటించే అభిలాష
నెలవుపెట్టి, సుందరం
గాని, ఆకారం అంతగా

ఈ సంభాషణంతా వినేసరికి సుందరానికి ఆలోచనలు ఎక్కువై పోతున్నాయి. తనుకూడా ఈస్టూడియోలో చేరి వీళ్ళలాగ ఒక మహాదశతో వెలగవచ్చునని గాలి మేడలు కట్టుకుంటున్నాడు.

సరే అక్కడినుంచి మెల్లగా మరో గుంపువద్దకు వెళ్ళాం నేనూ, రామం, సుందరమూను.

ఇక్కడ సంభాషణ చూచేసరికి సుందరానికి మరీ గాభరా యెత్తింది.

"వచ్చే నెలనుంచి మాఫిలిం షూటింగు ప్రారంభిస్తాం. నేనే డైరక్టు చేస్తున్నాను. బహుశా శాంతా ఆప్టే హీరోయిన్ గా వచ్చేటట్లేవుంది. అదికూడా రెండు మూడు రోజుల్లో తేలిపోతుంది" అంటున్నాడు ఒకళ్లబ్బోళ్ల బెంగాలీ బాబు వేషధారి.

"మా ఫిల్ముకు న్యూథియేటర్సు వారిచేత తీయించండిరా. నాకూ న్యూథియేటర్సు ప్రొప్రయిటర్సుకు ఎంత స్నేహముందనుకున్నావు. మీకు మంచిలాభం వచ్చేటట్టు చేయిస్తాను," అని అందుకున్నాడు మరొక గిరజాల జుట్టు మనిషి.

"ఇంతకూ మీకు ధనం పెట్టుబడి ఎవరు పెడుతున్నారు? నాదేశంలో పది వేల రూపాయలు రెడీగా వున్న స్నేహితుడున్నాడు. కావలిస్తే తీసుకొస్తాను పార్ట్నరుగా," అని ఇంకొకడన్నాడు.

ఇవన్నీ వింటున్న నాకు నవ్వూ, ఆసూయా పుట్టుకొస్తున్నాయి

## కొండ

త"

పల్లెటూరి బడిపంతుల పదవికి వచ్చాడు. కొద్దిగా పాటవచ్చు …మయింది కాదు.

…న్ను పక్కకు పిలిచి సుందరం …లా అన్నాడు. "వాళ్లు తీసే ఫిల్ములో …న్ను హీరోగా తీసుకోమని చెప్పరా!"

"ఉండవోయ్! తొందరపడతావేం?" అని ఊరుకో పెట్టాను.

రామాన్ని ఇవతలకి పిల్చి అక్కడున్న వాళ్ల సంగతి గురించి మెల్లగా అడిగాను. నా చెవిలో ఏదో చెప్పాడు. సుందరానికి మరింత ఆదుర్దా ఎక్కువయింది. ఎప్పుడు స్టూడియోలో ప్రవేశించడం అవుతుందా అని ఉవ్విళ్ళూరుతున్నాడు.

◆ ◆ ◆

స్టూడియో అంతా ఓసారి ప్రదక్షిణం చేసి, సుందరానికి నాలుగు సంగతులూ చూపించి బయటకు వచ్చాం. కాఫీహోటలులో మెల్లిగా కథారంగంలో దిగాం. రామంతో నా స్నేహితుడు వచ్చిన పని యేమిటో తెలియ చేశాను. రామం చిరునవ్వు నవ్వుతున్నాడు. తిరిగి వెళ్ళి పల్లెటూళ్లో బడి పంతులుగా వుండండని సలహాయిచ్చినట్లు రామం వైపు సుందరం ఆదోళితంగా చూశాడు.

స్టూడియోలో యాక్టర్లుగా వున్న వాళ్లలో ఏ నలుగురైదుగురికో మాత్రం జీతాలున్నాయనీ తక్కిన వాళ్లకి తిండి మాత్రం పెట్టి పనిచేయించుకుంటున్నారనీ చెప్పాడు రామం.

"అంతంత కబుర్లు చెప్పినవాళ్ళు సైకి మాడడానికి ఘటికులుగా వున్న వాళ్లు పెట్టి భుక్తికోసం ఆశపడి పనిచేస్తారా? నమ్మడానికి వీలులేకుండావుంది" అనే ఆలోచన సుందరాన్ని వేధిస్తోంది.

◆ ◆ ◆

మద్రాసులో ఒక ఫిల్ములో హీరోగా వేషంవేసి, ఆంధ్రదేశాన్ని ఒక్క ఊపు ఊపెయ్యాలని గాలిమేడలు కట్టుకొని వచ్చిన సుందరానికి నిరాశ కలిగిస్తున్నాడు రామం.

◆ ◆ ◆

సాయంత్రం కావచ్చింది ఏవేవో కబుర్లు చెప్పుకుంటూ బీచికి షికారు వెళ్లడానికి బయలుదేరాం.

కొంతదూరం వెళ్లేటప్పటికి ఓకిళ్లీకొట్టువద్ద చిన్న పేచీజరగడం చూచాం. తీరా చూచేసరికి, స్టూడియోలో చూసిన కళ్లజోళ్ల బెంగాలీ బాబు వేషధారిని కిళ్లీకొట్టువాడు నిలబెట్టి బాకీ ఇమ్మంటున్నాడు.

కొట్టువాడికి ఏదో సరిచెప్పి పేచీ వదలిపించేసరికి బ్రహ్మాండమయింది.

◆ ◆ ◆

దారిలోనే వున్న స్నేహితుణ్ని పిలుచుకు వెడదామని రామం, ఓయింటికి దారి తీశాడు. తలుపు తట్టగానే ఆ స్నేహితుడు వచ్చి తలుపుతీశాడు. రామంతోకూడా మేమిద్దరమూ లోపల ప్రవేశించగానే అతనికి మనస్సు చివుక్కుమంది. స్వయంగా వుతుక్కున్న బట్టల్ని యిస్త్రీ చేసుకుంటున్నాడు. ఈరహస్యం మాకళ్ల బడ్డందుకు ఏదో అవమానం జరిగినట్టుగా బాధపడ్డాడు. త్వరలో పనిముగించి, మాతో బీచ్‌కి బయలుదేరాడు ఆ స్నేహితుడు. స్టూడియోలో చూసిన గిరజాల జుట్టు మనిషి యితడే.

◆ ◆ ◆

ఒక ఫిల్ముస్టార్‌తో యింకొకడు మాట్లాడుతున్నాడు. నీకెందుకు డబ్బు పెట్టు పేపరుకు—నిన్ను ఒక్కసారి అమాంతంగా ఆకాశానికి ఎత్తి పారవేస్తాను తారాజువ్వలాగ. నామాటవిను. నేను జర్నలిస్టును గొప్ప డైరక్టరును కూడా. అవే అవకాశాలు వున్నాయి. అప్పుడు యిక నీకుసాటి తారయుండదు. గొప్ప భారత తారవు కాగల లక్షణాలు, కళలు నీముఖాన్ని ద్యోతకమవుతున్నాయి. వచ్చిన మంచి అవకాశాన్ని విడవకు అంటూ బోధపరుస్తున్నాడు. అదీ ధోరణి అది వింటూంటే సుందరం నివ్వెరపోతున్నాడు. ఈయాక్టర్లందరూ పైకి పటారం లోపల లొటారం అని తెలుసుకున్నాడు. తాను పల్లెటూళ్ళో విన్న సంగతులన్నీ శుద్ధ అబద్ధాలని గ్రహించాడు.

"రామం, డైరెక్టరును ఎంత అడిగినా ఇప్పుడేమి లాభం లేదంటున్నాడు. నేను వచ్చి ఏడాదయింది గదా ఇంకా నాకు జీతం ఏర్పాటు చెయ్యలేదు," అన్నాడా స్నేహితుడు.

"నాసంగతి చూస్తున్నావా? ఏంచేస్తాం? పైగా, పొరుగూళ్లనుంచి మా స్నేహితుడు సుందరంలాంటి అమాయకులు ఇక్కడేదోవుందని వూహల్తో వచ్చి బోల్తా పడతారు," అని రామంచెప్పాడు.

◆ ◆ ◆

బీచ్‌నుంచి తిరిగి యింటికి వస్తున్నాం. దారిలో సుందరం ధోరణి చాలా నిరుత్సాహంగావుంది. తనకంటె ప్రవీణులైన వాళ్ల సంగతే అల్లావుంటే, స్టూడియోలో తనను చూసేవాళ్లెవరనుకున్నాడు. అయినా, రేపు డైరెక్టరును ఎవరినైనా కలుసుకుందువు గాని అని చెప్పాను.

ససేమిరా, వల్లకాదన్నాడు.

మరునాడే స్వగ్రామానికి ప్రయాణం కట్టేస్తానన్నాడు పాపం!

దూరపు కొండలు నున్నగా వుంటాయనే అమాయకులు ఇంకా ఎందరున్నారో అని ఒక్క నిట్టూర్పు విడిచాను!!